RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | గురువారం | పేజీలు : 6
సంపుటి : 3, సంచిక : 307 | నవంబర్ 13, 2025 | వెల : రూ.3-00



చినుకు పడితే ఆ గ్రామానికి రాకపోకలు బంద్..!

3లో..



- సీఎం సూచనలతో 10 రోజుల్లో రెడీ
- మేడారం అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రులు
- సమ్మక్క సారక్క జాతరకు పక్షం రోజుల ముందే పనులు పూర్తి
- మంత్రులు సీతక్క, సురేఖ, లక్ష్మణ్, పొంగులేటి వెల్లడి

## 200 ఏండ్లు గుర్తుండేలా

# 'మాస్టర్ ప్లాన్'

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి :**

మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర ప్రారంభమ య్యేనాటికి అన్ని అభివృద్ధి పనులు పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. బుధవారం తాడ్వాయి మండలం మేడారంలో పర్యటించి, సమ్మక్క-సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం జాతర ప్రాంగణంలో జరుగుతున్న శాశ్వత అభివృద్ధి పనులను పరిశీలించి.. అధికా రులతో సమీక్ష నిర్వహించారు.

**- పనుల పురోగతిపై సమీక్ష**

మేడారం జాతర ప్రాంగణంలో సౌకర్యాల



అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నా యని మంత్రులు పేర్కొన్నారు. "భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా అన్ని మౌలిక సదుపా యాలు సమకూ రుస్తున్నామన్నారు. జాతర ప్రారంభం నాటికి 15 రోజుల ముందుగానే పనులు పూర్తిచే యాలని అధికారులకు సూచించామని తెలిపా రు. సమ్మక్క-సారలమ్మ జాతర గిరిజనుల సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకగా, కోట్లాది భక్తుల విశ్వాసానికి నిలువెత్తు ఉదాహర ణగా నిలుస్తోందని అన్నారు.

**- మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసేందుకు సన్నాహాలు**

రాబోయే పది రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు తీసుకొని మేడా రం అభివృద్ధి కోసం సమగ్ర మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తామని మంత్రులు తెలిపారు. "సాంప్రదాయాన్ని గౌర విస్తూ, జాతర ప్రాముఖ్యతను ప్రపం చానికి చాటి చెప్పేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అన్నారు. అవసర మైన నిధులను ప్రభుత్వం సమకూ రుస్తుంది అని తెలిపారు.

**- ప్రభుత్వం కట్టుబాటు**
**-ప్రజల భాగస్వామ్యం**

మేడారం ప్రాంగణం వచ్చే 200 సంవత్సరాల పాటు ఆధునాతన సౌక ర్యాలతో నిలిచేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్, ఎండోమెంట్స్ సెక్ర టరీ శ్రీనివాస రాజు, జిల్లా కలెక్టర్, ఎస్పీతో పాటు సమ్మక్క,సారలమ్మ పూజా రులు పాల్గొన్నారు.



మాతాశిశు కేంద్రంలో పుట్టిన

## బిడ్డకు పేరుపెట్టిన కవిత

- చండూరు దోనిపాముల దంపతుల పాపకు దీక్ష అని పేరు

**వేద న్యూస్, నల్గొండ :**

నల్గొండ ప్రభుత్వ ఆస్పత్రిలోని మాతాశిశు కేంద్రంలో జన్మించిన చిన్నారికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత "దీక్ష" అని పేరు పెట్టారు. మునుగోడు నియోజకవర్గంలోని చండూరు మండలం దోనిపాముల గ్రామానికి చెందిన బొప్పని రామస్వామి మంజుల దంపతుల కుమార్తె బుధవారం జన్మించింది. ఆస్పత్రిని సందర్శించిన సందర్భంగా కవిత ఆ దంపతులతో మాట్లాడి, పాపకు తనే స్వయంగా "దీక్ష" అని పేరు పెట్టారు. ఈ సందర్భంలో ఆమె బిడ్డకు, తల్లిదండ్రులకు ఆశీర్వాదాలు అందజేసి, పాప ఆరోగ్యంగా, సంతోషంగా ఎదగాలని ఆకాంక్షించారు. కవిత మాట్లాడుతూ, ప్రతి శిశువు తెలంగాణ భవిష్యత్తు అని, ప్రభుత్వ వైద్యసేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని అభిలషించారు. మాతాశిశు కేంద్రాల్లో అందించే సేవలను మెరుగుపరచడంపై అధికారులను సూచించారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది, స్థానిక ప్రజలు కవితను ఆత్మీయంగా ఆహ్వానించారు. "దీక్ష" పేరుపెట్టిన ఈ సందర్భం అక్కడ ఉన్నవారందరికీ ఆనందకర క్షణాలుగా మారింది.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న

## మంత్రి పొంగులేటి..!



**వేద న్యూస్, కూసుమంచి :**

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం కూసుమంచి మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా పలు గ్రామాల్లోని బాధిత కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. ధర్మతండాకు చెందిన జర్పుల సింధు అనారోగ్యంతో బాధపడుతుండగా గతంలో మంత్రి ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక చొరవతో రూ. 1.75 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సహాయం అందించినందుకు ఈ సందర్భంగా వారు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మంగళితండాకు చెందిన బానోత్ మంగ్యా నాయక్, ధర్మతండాకు చెందిన ధరావత్ రామోజీ నాయక్, చేగొమ్మ గ్రామానికి చెందిన బొలికొండ శ్రీనివాస్ తల్లి, చిర్రా పెద్ద వెంకన్న మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. మంగళితండాలో విద్యుత్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ప్రజల కష్టసుఖాల్లో తాను ఎప్పుడూ అండగా ఉంటానని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుంటుందని మంత్రి పొంగులేటి భరోసా ఇచ్చారు.

## మత్స్యకారుల ఆదాయం పెంపే లక్ష్యం

- ప్రజా చెరువుల్లో చేప పిల్లల పంపిణీ ప్రారంభం
- సూర్యాపేటలో పునుగొడుచెరువులో చేప పిల్లలను విడిచిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**వేద న్యూస్, సూర్యాపేట :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపల ఉత్పత్తి పెంపు, మత్స్యకారుల ఆదాయం అభివృద్ధి లక్ష్యంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని 100 శాతం ఉచితంగా చేపట్టింది. ఈ కార్యక్రమం భాగంగా రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూర్యాపేట జిల్లా పునుగొడుచెరువులో చేప పిల్లలను విడిచారు. రాష్ట్రంలోని ప్రజా చెరువుల్లో చేప పిల్లల విత్తనం ఉచితంగా పంపిణీ చేయడం ద్వారా చేపల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుంది. మత్స్యకారుల ఆదాయం, ఉపాధి అవకాశాలు కూడా విస్తరిస్తాయి" అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం మత్స్యకార సమాజాల జీవనోపాధిని బలోపేతం చేయడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందని అన్నారు.

**- ప్రజా చెరువుల వినియోగానికి ప్రాధాన్యం**

రాష్ట్రంలోని అన్ని ప్రజా చెరువులు చేపల పెంపుకు అనుకూలంగా ఉండేలా ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక రూపొందించినట్లు మంత్రి వివరించారు. "చెరువుల ఆధారంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలపరచడమే ప్రభుత్వ లక్ష్యం. చేపల సాగు ద్వారా గ్రామస్థాయి ఉపాధిని పెంచి, మత్స్యకార కుటుంబాలకు స్థిరమైన ఆదాయం కల్పిస్తాం" అని పేర్కొన్నారు. మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. చేప పిల్లల పంపిణీతో పాటు, ఆధునిక పద్ధతుల ద్వారా చేపల పెంపు, నిల్వ, మార్కెటింగ్ సదుపాయాలను మెరుగుపరచే చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. గ్రామీణ యువతను మత్స్య పరిశ్రమలోకి ఆకర్షించేలా శిక్షణా కార్యక్రమాలు కూడా చేపడతామని మంత్రి తెలిపారు.



మత్స్యకారుల సంక్షేమమే

## ప్రభుత్వ ప్రాధాన్యం

- మంత్రి జూపల్లి
- సోమశిల వద్ద లక్ష చేప పిల్లల విడుదల
- ఆర్థిక బలోపేతానికి వందశాతం సబ్సిడీతో చేప పిల్లల పంపిణీ
- శ్రీశైలం క్రూయిజ్ లాంచీ సదుపాయాలపై సమీక్ష

**వేద న్యూస్, కొల్లాపూర్ :**

మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. బుధవారం ఆయన నాగర్ కర్నూల్ జిల్లాలోని సోమశిల వద్ద శ్రీశైలం బ్యాక్ వాటర్ కృష్ణ నదిలో లక్ష చేప పిల్లలను వదిలారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మత్స్యశాఖ సంయుక్త కార్యదర్శి నీతూ కుమారి ప్రసాద్, రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ నిఖిల, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపరచడం, ఆదాయాన్ని పెంచడం ప్రభుత్వ ప్రధాన కర్తవ్యంగా భావిస్తోంది. అందుకే చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని వందశాతం సబ్సిడీతో అమలు చేస్తు న్నాం" అని తెలిపారు.

మిగతా 3వ పేజీలో..

గాంధీ ఆలోచనలను ప్రజల్లోకి

## చేర్చడమే ప్రధాన లక్ష్యం

**వేద న్యూస్, హైదరాబాద్ :**

గాంధీ భవన్‌లో గాంధీజీ విగ్రహాల సేకరణ ప్రచార రథాన్ని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ స్వర్ణోత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైనది. తెలంగాణ ప్రభుత్వం ప్రపంచంలోనే ఎత్తైన మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని నిర్మించేందుకు పూనుకోవడంతో, దానికి

మిగతా 3వ పేజీలో..



## ఢిల్లీ పేలుడు బాధితులను పరామర్శించిన ప్రధాని మోదీ

**వేద న్యూస్ డెస్క్:**



తాజా ఢిల్లీ పేలుడు ఘటనలో గాయపడిన బాధితులను ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ఎల్ఎన్‌జేపీ ఆసుపత్రిలో పరామర్శించారు. బాధితుల పరిస్థితిని వైద్యుల నుంచి అడిగి తెలుసుకున్న ఆయన, అందరూ త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఘటనపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర ఆందోళన

మిగతా 3వ పేజీలో..

వేద న్యూస్

గురువారం నవంబర్ 13, 2025

# ఫ్రూట్స్ లేదా జ్యూస్.. ఏది బెటర్?

## – స్త్రీల, ప్రసూతి వైద్య నిపుణులు జ్యోతిరెడ్డి సూచనలు


**వేద న్యూస్, జమ్మికుంట:**



సాధారణంగా గర్భిణులు ఫ్రూట్స్ తీసు కుంటే బెటరా? లేదా ఫ్రూట్ జ్యూస్ తీసు కుంటే మంచిదా? తల్లీబిడ్డ ఆరోగ్యానికి ఏది ఉత్తమం అనే సందేహం చాలా మందికి ఉంటుంది. ఈ క్రమంలో ఏది తీసుకుంటే మంచిదనే విషయమై ల్యాపరోస్కోపిక్ సర్జన్, ఇన్ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, స్త్రీల, ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ కె.జ్యోతిరెడ్డి.. ఎంఎస్ (ఓబీజీ), ఎఫ్ఎంఏఎస్, డీఎంఏఎస్ వివరి ంచారు. పండ్లను రసం చేయడం అంటే ఫ్రూట్స్ ఫిల్టర్ చేసి తీసుకుంటామని దాంతో, అందులో కార్బోహైడ్రేట్స్, షుగర్ మాత్ర ఓమే ఉంటాయని, ముఖ్యమైన ప్రోటీన్స్, విటమిన్స్.. మిస్ అవుతాయని చెప్పారు. ఇక ఫ్రూట్ జ్యూసెస్‌ను తీసుకున్నపుడు ఒక గ్లాస్ కాకుండే రెండు లేదా మూడు గ్లాసుల జ్యూస్ తీసు కుంటామని పేర్కొన్నారు. అలా కాకుండా ఫ్రూట్స్ తీసుకున్నపుడు మాత్రమే అందులోని ఫైబర్, ముఖ్యమైన న్యూట్రీషియన్స్ అన్ని లభిస్తాయని స్పష్టం చేశారు. ఫ్రూట్స్ తినడం వల్ల కడుపు నిండిన భావన కూడా కలు గుతుందని వెల్లడించారు. కాబట్టి గర్భిణులు మాత్రమే కాకుండా అందరూ పిల్లలతో సహా తినగ ఓలిగితే ఫ్రూట్స్‌ను చక్కగా తినడం మంచిదని డాక్టర్ జ్యోతిరెడ్డి స్పష్టం చేశారు. తద్వారా అన్ని ప్రోటీన్లు, విటమిన్లు శరీరానికి అందుతాయని తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**వేద న్యూస్, శాయంపేట:**




మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం పదహారు మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు రూ.5,70,600 విలువైన చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయ నిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఈ ఫండ్ ఆసరాగా నిలుస్తుందని, బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రైతులకు మొక్కజొన్న సబ్సిడీ విత్తనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రోకుల ప్రవీణ్ కుమార్, మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, నాయకులు చల్ల చక్రపాణి, పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, చిందం రవి, వరదరాజు, కటయ్య, ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు మారపల్లి రాజేందర్, జిల్లా, మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ నేతలు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి పథకం ఆర్థికంగా తోడ్పడుతుంది

**వేద న్యూస్,శాయంపేట:**



## – ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

శాయంపేట మండల కేంద్రం లోని రైతు వేదికలో మండ లంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం అరవై రెండు మంది కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ. 62,07,192 విలువైన చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, నిరుపేద కుటుంబాల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తూ, సబ్బండ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే అన్నారు. పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రోకుల ప్రవీణ్ కుమార్, మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, నాయకులు చల్ల చక్రపాణి, పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, చిట్టి రెడ్డి రాజిరెడ్డి,చిందం రవి, వరదరాజు, కటయ్య, ఐఎన్‌టియ సి మండల అధ్యక్షుడు మారపల్లి రాజేందర్, చింతల రవిపాల్, నాగరాజు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల నివారణపై అవగాహన

**వేద న్యూస్, పెద్ద శంకరంపేట్ :**



మెదక్ జిల్లా పెద్ద శంకరంపేటలోని రైతు వేదికలో సిడిపిఓ పద్మలత నేతృ త్వంలో బా లల పరిరక్షణ, బాల్యవివాహాల నివారణపై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. కార్యక్రమాన్ని ప్రారంభిం చి సిడిపిఓ పద్మలత, మెదక్ జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడంలో అందరి పాత్ర కీలకమని సూచించారు. ఎంపీడీవో షకీర్ అలీ పిల్లలకు విద్య, పోష కాహారం అందించడం ద్వారా మంచి భవి ష్యత్తు కల్పించాలన్నారు. తహసీల్దార్ శ్రీనివాస్ బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే శిక్షలు తప్పవని హెచ్చరించారు. మెడికల్ ఆఫీసర్ షరీఫుద్దీన్ బాల్యవివాహాల వల్ల తల్లి శిశు మరణాలు, పోషణ సమస్యలు వస్తాయని వివరించారు.కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి నాగరాజు, పేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి, సఖి కేంద్రం సిబ్బంది కలావతి, మహిళా సాధికారత విభాగం బాధ్యులు నాగమణి, షీ టీమ్ విజయ్, ప్రమీలా, అంగన్వాడీ సూపర్వైజర్లు పుష్పలత, శ్రీశైల, మండలంలోని పంచాయతీ సెక్రటరీలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# కొత్త చెరువు ఆవరణ శుభ్రంగా ఉండాలి

## – ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**వేద న్యూస్,రాజన్న సిరిసిల్ల:**



రాజన్న సిరిసిల్ల పట్టణంలోని కొత్తచెరువు ఆవరణ శుభ్రంగా ఉండా లని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని కొత్త చెరువును ఇంచార్జి కలెక్టర్ బుధవారం పరిశీలించారు. చెరువు కట్ట పైకి వెళ్లి, పరిసరాలు సందర్శించి, అధికారులకు పలు సూచనలు చేశారు. చెరువు పరిసరాలు మొత్తం శుభ్రం చేయాలని, చెత్తాచెదారం, చెట్లు తొలగించాలని సూచిం చారు. ఇక్కడ అవసరమైన యంత్రాలు, సామగ్రిపై ప్రతిపాదనలు పంపాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. పట్టణ ప్రజలు పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా తీర్చి దిద్దాలని సూచించారు.

**నిర్వహణ సక్రమంగా చేపట్టాలి**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ ను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సందర్శించారు. తడి, పొడి చెత్త వేరుచేసే విధానం, ఆవరణ పరిసరాలు పరిశీలించారు. నిర్వహణ సక్ర మంగా చేపట్టాలనిఅన్నారు. కంపోస్ట్ షెడ్‌ను పరిశీలించి కంపోస్ట్ తయారీ వివరాలను ఆరా తీశారు. డంపింగ్ యార్డుకు కావాల్సిన యం త్రాలు, పరికరాలకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.

**రైతు బజార్ లోనే విక్రయాలు చేయాలి**

సిరిసిల్ల పట్టణంలోని రైతుబజార్‌లో చికెన్, మటన్, చేపలు, కూర గాయల విక్రయాలు పూర్తి స్థాయిలో ఇక్కడే చేసేలా ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కూరగాయల షెడ్ ను పరిశీలించారు. స్లాటర్ హౌస్ నిర్మించి, చికెన్, మటన్, చేపలు విక్రయాల పూర్తి స్థాయిలో చేసేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరిశీలనలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీవీహెచ్ఓ రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## – ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**వేద న్యూస్,శాయంపేట:**



వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వి ఓనియోగం చేసు కోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు అన్నారు. బుధవారం భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట మ ండలం గట్లకానిపర్తి, మాందారిపేట, పత్తిపాక, శాయంపేట, మైలారం, జోగంపల్లి, పెద్దకోడెపాక గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారం భోత్సవాల్లో ప్రజా ప్రతి నిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలతో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి శ్రమించి పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రజా ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను ఎమ్మెల్యే కోరారు. రైతుల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. ఎవరూ ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారద ర్శకంగా జరపాలని సంబంధిత శాఖల అధికారులకు ఎమ్మెల్యే సూ చించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, నాయకులు చల్ల చక్రపాణి, పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, చిందం రవి, వరదరాజు, కటయ్య, ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు మారపల్లి రాజేందర్ అధికారులు, సురేఖ మండల సమైక్య అధ్యక్షులు కార్యదర్శి, మహిళలు పాల్గొన్నారు.

# పేదలకు సెంటు స్థలం.. జగన్ కు మాత్రం ప్యాలస్..!

## – ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**వేద న్యూస్: పార్వతిపురం మన్యం జిల్లా :**

గత వైసీపీ ప్రభుత్వంలో పేదలకు ఇల్లు కోసం సెంటు స్థలం మా త్రమే ఇచ్చారని అది ఎటుకి చాలక లబ్ధిదారులు ఇబ్బందులు పడా రని..జగన్మోహన్ రెడ్డి మాత్రం ప్యాలస్ లమీద ప్యాలెస్ కట్టు కున్నారని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. బుధవారం పార్వ ఓతి పురం పట్టణ జగన్నాధపురం లో గృహప్రవేశాల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కలెక్టర్ ప్రభాకర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా 340 మంది పట్టణ పేదలకు ఇల్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎర్రకంచమ్మ గుడి సమీపం వద్ద జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది చాలా శుభదినం చంద్రబాబు నాయుడు ఎంతో దూరదృష్టి ఉన్న ముఖ్యమంత్రిని కొనియాడారు. ఎర్ర కంచమ్మ సాక్షిగా ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తూ ముందుకు వెళుతుందన్నారు స్వర్గీయ నందమూరి తారక రామా రావు ఆశయం మేరకు ప్రతి పేదవానికి కూడు గూడు ఉండాలని రక్షణతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేదల సంతోషంగా ఉంటే జగన్మోహన్ రెడ్డికి నచ్చదు అన్నారు. ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుంటే వాటిని ఓర్వలేక ప్రజల సంతోషాన్ని చూడలేక బురదజల్లే ప్రయత్నం జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. పార్వతీపురం వంటి ప్రాంతాలకు వైద్య కళాశాల తీసు కురావాలని చంద్రబాబనాయుడు ప్రయత్నిస్తుంటే దానిని అడ్డుకునే ప్రయత్నం జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారని ప్రజలను తప్పుదోవ పట్టి స్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు ఈ సందర్భంగా ఇల్లు మం జూరైన లబ్ధిదారులకు పత్రాలు కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి, సబ్ కలెక్టర్ వైశాలితో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలోభారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రోడ్ కార్పొరేషన్ డైరెక్టర్ ద్వారపు రెడ్డి శ్రీనివాసరావు, టిడిపినాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# యువతి యువకుల్లో వివేకానందుని స్ఫూర్తిని నింపాలి

**వేద న్యూస్,వరంగల్ టౌన్:**



పోతన ఆడిటోరియంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వ ర్యంలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలలో భాగంగా స్వామి వివే కానం దుని జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణిలు పాల్గొని వివేకానందుని చిత్రపటానికి పూల మాలలు సమర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద యువతి యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత దేనికి భయపడ కూడదని, ప్రతి సమస్యను ధైర్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులను గౌరవించి ప్రేమ చూపాలని, యువతీ యువకుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలు ఎంతగానో దోహద పడతాయని , ఈ క్రీడల్లో పోటీల్లో పాల్గొనే పిల్లల్లో ఆత్మస్థిత్యం ఎక్కు వగా ఉంటుందని, విద్యార్థి దశ నుండి క్రీడలు పిల్లలకు ఎంతో మేలు చేశాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.క్రీడల్లో గెలుపొందిన పిల్లలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. చదువుతో పాటు ఆటలు.. పోటీల్లో రాణించాలని దాని వలన మన సుకేంతో ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని ఇస్తాయని అదే విధంగా ఇక్కడ గెలి చిన యువతి యువకులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి వరంగల్ కి కీర్తి కిరీటాన్ని నిలబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ ిషనల్ కలెక్టర్ జి.సంధ్యారాణి జిల్లా యువజన, క్రీడల అధికారి అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ భుజంగారెడ్డి సైన్స్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, జాతీయ యువజన అవార్డు గ్రహీత శ్రీకాంత్, జాతీయ జానపద కళాకారుడు ఆకులపల్లి కరుణాకర్, రాజేందర్, మౌనికలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నాగేష్, రాజేందర్ రెడ్డి, చిరంజీవి లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

# గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**వేద న్యూస్, పార్వతీపురం మన్యం జిల్లా:**

పేదల సొంతింటి కల సాకారమవుతున్న చారిత్రాత్మక రోజు ఈరోజు అని ప్రభు ఓత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. మూడు లక్షల ఇళ్ల గృహప్రవేశం కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు లుంబేసు పంచాయితీ, లప్పటి గ్రామంలో ప్రధాన మంత్రి అవాస్ యోజన గ్రామీణ పథకం ద్వారా నిర్మించిన ఇంటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రతి ఒక్కరికి సొంతిల్లు ఉండాలనే ఎన్టీఆర్ ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూర దృష్టి వల్ల కేవలం 16 నెలల్లోనే మూడు లక్షల ఇల్లు పూర్తి చేసి పేదలకు తాళాలు అందిస్తున్నాం. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే నిర్మాణంలో ఉన్న ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చర్యలు చేపట్టి మూడు లక్షల గృహాలను పేదలకు చంద్రబాబు అందించనున్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇళ్ల నిర్మాణంలో జాప్యం లేకుండా మూడు లక్షల ఇళ్లను పూర్తిచేసి సామూహిక గృహప్రవేశాలకు ప్రభుత్వం నేడు శ్రీకారం చుట్టిందని అన్నారు. 2014-19 లో పేదవాడి సొంతింటి కలను నెరవేర్చేందుకు పట్టణాల్లో 1.5 గ్రామాలలో రెండు సెంట్లు ఇచ్చి పేదల పెన్నిధిగా చంద్రబాబు నిలిస్తే దాన్ని సెంటుకే కుదించి పేదల ద్రోహిగా జగన్ రెడ్డి నిలిచిపోయాడు. 2014-19 లో టిడ్కోతో కలిపి 12 లక్షల గృహాలను పూర్తి చేసి పేదలకు అందిస్తే జగన్ రెడ్డి మాత్రం ప్రచార ఆర్భాటం తప్పించి పేదలకు గృహాలను పూర్తి చేసి ఇచ్చింది లేదు. పైగా ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ లబ్ధిదారులకు 920 కోట్ల బకాయిలు చెల్లించకుండా నిలిపివేశాడు. ఇల్లు కాదు, ఊళ్లే నిర్మిస్తాం అని చెప్పి రోడ్లు, డ్రైనేజీ, నీరు, విద్యుత్తు ఏవి కూడా కల్పించకుండానే పెండింగ్లో ఉన్న ఇళ్లకు గృహప్రవేశాలు చేసి చేతులు దులుపుకున్నారు. నేడు కూటమి ప్రభుత్వం ఇళ్లతోపాటు రోడ్లు నీరు విద్యుత్ డ్రైనేజీ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజలకు అం దిస్తుంది. గత ప్రభుత్వం పేదల కలలకు తాళం వేసింది, ఈ ప్రభుత్వం ఆ తాళం తెరిచి గౌరవంగా ఇల్లు ఇస్తుంది. "సమగ్ర గృహ నిర్మాణం - అభివృద్ధికి మరో సోపానం" పేదవాళ్లు కూడా సౌకర్యవంతమైన ఇంటిలో జీవించాలని సదుద్దేశంతో గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వం సాయం చేయనుంది. పేద మధ్య తరగతి వారి కోసం నాలుగు లక్షలు ఇంటి నిర్మాణానికి అంద జేయనుంది. ఇందులో రాష్ట్ర వాటా 40 శాతం కాగా కేంద్రం వాటా 60 శాతంగా ఉందని తెలిపారు. వీటితోపాటు పీఎంఏవై వన్ పాయింట్ జీరో కింద పెండింగ్ లో ఉన్న వారిలో 8.25 లక్షలు ఇళ్లను అర్బన్ 2.0 రూరల్ 2.0 పథకాలు ప్రారంభించి ఐదు లక్షల ఇళ్లను నిర్మించి భవిష్యత్తు గృహ నిర్మాణానికి బాటలు వేసాం అని అన్నారు. 2029 నాటికి ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు ఇవ్వడం మా కూటమి ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి, మండల స్పెషల్ ఆఫీసర్ టి. కనకదుర్గ, మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం, మాజీ ఎంపీపీ తాడంగి లక్ష్మణరావు, ఎంపిడిఒ ఐ.వి.లక్ష్మీ, హౌసింగ్ డిఇ ఎన్.వెంకటరావు, మండల ఎఇ ఆర్. శ్రీనివాసరావు, ఎంపిటిసి గౌరమ్మ, మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, నియోజకవర్గ డెవలప్మెంట్ అధికారి శరత్, నాయకులు తోయక కామేష్, జమ్మయ్య, జయంత్, జానకి, కొండలరావు, రాజేష్, రామారావు, గుంజన్న, దాసు, హితీష్ కుమార్, వల్లభ:రావు, భాస్కరరావు, మనోహర్, కొండలరావు, హౌసి ంగ్ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## చినుకు పడితే ఆ గ్రామానికి
# రాకపోకలు బంద్..!



**వేద న్యూస్,ఎల్లారెడ్డిపేట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం అక్క పెల్లి గ్రామానికి రాకపోకలు బందు అయ్యి ప్రతిసారి గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. వర్షా కాలంలో రాయిని చెరువు, కంచర్ల వెంకట్రాయిని చెరువు,అల్మాస్ పురంలోని రంగ చెరువు, ఈదుల చెరువులు అలుగులు దుంకినప్పుడల్లా వరద నీరు పొంగి ప్రవహించడంతో అక్క పెల్లి వాగు రెండు మూడు రోజులపాటు దాటనివ్వదు. దీంతో ఆ గ్రామానికి రాకపోకలు బంద్ అవుతాయి. దీంతో గ్రామస్తులు అల్మాస్పూర్ దుమాల గ్రామాల నుండి మండల కేంద్రానికి వెళ్లవలసిన పరిస్థితిలు ఏర్పడుతున్నాయి. అక్క పెల్లి గ్రామము ఏర్పాటు నాటి నుండి నేటి వరకు వాగు పై బ్రిడ్జి లేక ఇబ్బందుల పాలు అవుతున్నామని ఇప్పటికైనా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వము నాలుగు కానల బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మాణము పూర్తి చేయించాలని , కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగ భూమిరెడ్డి మాదాస్ బాబు, ఫోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొప్పుల రవీందర్ రెడ్డి , బిజెపి పార్టీ నాయకులు గోంగూరి ప్రదీప్ రెడ్డి మానుక కుమార్ యాదవ్, అక్క పెల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

## జంక్షన్ల అభివృద్ధి పనులను
# వెంటనే మొదలు పెట్టాలి

**వేద న్యూస్, వరంగల్:**



జంక్షన్ల అభివృద్ధి పనులను వెంటనే మొదలుపెట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదే శించారు. నగరంలో నూతనంగా ఉర్సు గుట్ట,హన్మకొండ చౌరస్తా,సెంట్రల్ లైబ్రరీ ప్రాంతాల్లో జంక్షన్ లు ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో బుధవారం మేయర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి సమర్థవంతంగా ఏర్పాటు చేయుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర పరిధి లో జంక్షన్ ల ఏర్పాటు కు అనుమతులు మంజూరు ఐన నేపథ్యం లోక్షేత్ర స్థాయిలో స్థల పరిశీలన కోసం సందర్శించడం జరిగిందని. అట్టి పనులను వెంటనే చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను మేయర్ ఈ సందర్భంగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ సత్యనారాయణ, ఎంహెచ్ఓ డా.రాజేష్, ఈఈ సంతోష్ బాబు, డిఈ రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ధర్మపోరాట దీక్షకు మెపా మద్దతు

**వేద న్యూస్, హనుమకొండ :**



కాకతీయ విశ్వవిద్యాలయం ఎస్ డి ఎల్ సి ప్రాంగణంలో తలపెట్టిన బీసీల ధర్మ పోరాట దీక్షకు మెపా ముదిరాజ్ ఎం ప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని,మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ము దిరాజ్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే బీసీ జనాభాలో ముదిరాజుల అత్యధికంగా ఉన్నారని, బీసీ ఉద్య మంలో కూడా ముదిరాజ్ లు ముందు వరుసలోకి రావాలని, ఈ దీక్ష శిబిరాన్ని నిర్వహిస్తున్న అరగంటి నాగరాజ్ గౌడ్ను అభి నందించారు. బీసీ 42 శాతం రిజర్వేషన్ కోసం ఉద్యమానికి సిద్ధమని ప్రభుత్వం బీసీలకు సముచిత స్థానం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమ దీక్షను శాసన మండలి ప్రతిపక్ష నేత: మధు సూదనాచారి విరమించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కేయూ పాలక మండలి సభ్యులు చిర్ర రాజు గౌడ్, అరగంటి నాగరాజు గౌడ్, గాడి మల్లయ్య గౌడ్, మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు పులి రాజేష్ ముదిరాజ్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గోనెల విజేందర్ ముదిరాజ్, డాక్టర్ ఈర్ల రాకేష్ ముదిరాజ్ , నాగరాజు పటేల్, డా.విజయ్ లతోపాటు యూనివర్సిటీ బీసీ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యం

జిల్లాలో 2.50 కోట్ల చేప పిల్లల పంపిణీకి ఏర్పాట్లు చేశామని, మత్స్యకారులు అలవి వలలు ఉపయోగించరాదని మంత్రి హెచ్చరించారు. నాణ్యమైన చేప పిల్లలనే పంపిణీ చేయాలని మత్స్యశాఖ అధికారులకు సూచించారు. మత్స్యకారులకు ఆర్థిక బలోపేతం కల్పించేందుకు ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని మంత్రి వివరించారు. "ప్రభుత్వం చేపట్టిన పథకాలు మత్స్యకారుల ఆదాయాన్ని పెంచడమే కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయి" అని తెలిపారు. తదనంతరం సోమశిల గ్రామాన్ని పర్యటించిన మంత్రి జూపల్లి శ్రీశైలం క్రూయిజ్ లాంచీని సందర్శించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. "భక్తులకు శాశ్వత సదుపాయాలు, రెగ్యులర్ లాంచీ సర్వీసులు అందించడానికి చర్యలు తీసుకోవాలి" అని పర్యాటక శాఖ అధికారులకు మంత్రి సూచించారు.

# ఢిల్లీ పేలుడు బాధితులను పరామర్శించిన ప్రధాని మోదీ

వ్యక్తం చేస్తూ, దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించింది. "ఈ దారుణ ఘటన వెనుక ఉన్న వారెవరో తప్పక గుర్తించాలని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మాట్లాడుతూ, ప్రజల భద్రత విషయంలో రాజీకి తావులేదని స్పష్టం చేశారు. బాధితులకు అవసరమైన వైద్యం, ఆర్థిక సహాయం తక్షణమే అందించాలని ఆయన సూచించారు. భద్రతా సంస్థలు ఇప్పటికే బహుముఖ దర్యాప్తు ప్రారంభించాయి. కేంద్రం తరఫున హోంశాఖ, ఇంటెలిజెన్స్ విభాగాలు సంయుక్తంగా కేసును పర్యవేక్షిస్తున్నాయి. మోదీ పర్యటనతో బాధిత కుటుంబాల్లో కొంత ధైర్యం నెలకొంది.

# గాంధీ ఆలోచనలను ప్రజల్లోకి చేర్చడమే ప్రధాన లక్ష్యం

సంఘీభావంగా లక్ష విగ్రహాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ప్రచార రథ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, దీపక్ జాన్, గాంధీ విజ్ఞాన కేంద్రాల రాష్ట్ర కన్వీనర్ గాంధారి ప్రభాకర్, గాంధీ గ్యాన ప్రతిష్ఠ వైస్ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైజర్ అండ్ అడ్వైజర్ కె. రాజు నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ నీరుడు దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రథం ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గాంధీ తత్వం, ఆయన సత్యం అహింసా సూత్రాలు ప్రజల్లోకి చేర్చే ప్రయత్నం చేపడుతున్నారు. ఈ సందర్భంగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, "గాంధీజీ ఆలోచనలే భారత ఆత్మ. నేటి సమాజంలో గాంధీ విలువలను ఆచరించడం అత్యంత అవసరం. లక్ష విగ్రహాల సేకరణ కార్యక్రమం ద్వారా యువతలో గాంధీజీ స్ఫూర్తిని ప్రేరేపిస్తాం" అన్నారు. ప్రభుత్వం నిర్మిస్తున్న గాంధీజీ విగ్రహం ప్రపంచ స్థాయిలో తెలంగాణకు గౌరవం తెచ్చిపెడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రచార రథం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి పాఠశాలలు, కళాశాలలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామస్థాయిలో గాంధీ స్ఫూర్తిని వ్యాప్తి చేస్తుందని నిర్వాహకులు తెలిపారు. గాంధీజీ చూపిన మార్గంలో సమాజం సాగితేనే దేశం అభివృద్ధి చెందుతుందని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు.

# పట్టణ జీవనశైలిలో పెరిగిన ఒంటరితనం

**డెస్క్ :** పట్టణాలు అభివృద్ధి చెందుతున్న కొద్దీ మనుషుల మధ్య దూరం పెరుగుతోంది. లిఫ్ట్లలో ప్రతీ రోజు ఒకరినొకరు చూసినా "శుభోదయం" చెప్పే మాట కూడా నేటి జీవనశైలిలో మాయం అయింది. ప్రతి ఒక్కరూ తమ సమయానికి పరిమితమైపోయారు. తెల్లవారగానే పనికి వెళ్లి, సాయంత్రం ఇంటికి చేరి, ఫోన్ స్క్రీన్ ముందు మరో ప్రపంచంలో మునిగిపోవడం. ఇదే ఇప్పుడు పట్టణ జీవితం. ఒకప్పుడు వీధి చివర ఉన్న పొరుగువారి కాఫీ సువాసన కూడా మన మనసుల మధ్య వంతెనగా ఉండేది. కానీ ఇప్పుడు ఆ వాసనను కూడా సమయం మింగేసింది.

పట్టణ జీవితంలో సౌకర్యాలు పెరిగాయి. కానీ ఆ సౌకర్యాల వెనుక ఉన్న "సైలెన్స్" మరింత లోతుగా మారుతోంది. కాంక్రీటు కట్టడాలు పైకి ఎగబాకుతున్న కొద్దీ, మనసుల మధ్య అనుబంధం కిందకు పడిపోతోంది. ఇంటర్నెట్, సోషల్ మీడియా, స్మార్ట్ గాడ్జెట్లు మనలను ప్రపంచంతో కలిపినా ౧ మన చుట్టుపక్కల వారిని దూరం చేశాయి. నేడు ఒక స్నేహితుడు బాధలో ఉన్నా, "స్టేటస్" అప్డేట్ చూస్తే మాత్రమే తెలుస్తోంది. మనం 'లైక్' చేస్తాం కానీ ఆ వ్యక్తిని ఓదార్చం. ఇదే నేటి యథార్థం.

ఒంటరితనం ఇప్పుడు వృద్ధుల సమస్య మాత్రమే కాదు, యువతలో కూడా విస్తరిస్తోంది. ఉద్యోగ ఒత్తిడి, కెరీర్ పోటీ, సంబంధాల అస్థిరత ఇవన్నీ కలిసి ఒక మనసు గోడను కట్టేశాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ చేసిన తాజా అధ్యయనం ప్రకారం, పట్టణ ప్రాంతాల్లో నివసించే ప్రతి ముగ్గురిలో ఒకరు "లోన్లీ"గా ఫీలవుతున్నారు. ఈ ఒంటరితనం మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతూ, డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలను పెంచుతోంది. "కలిసున్నా, ఒంటరిగా ఉన్న మనుషుల సమాజం" అనే వాస్తవం ఇప్పుడు ఆందోళనకర దశకు చేరింది.

ఒకప్పుడు ఇంటి ముందు కూర్చుని పక్కింటి వారి తోడు మాటల్లో ఆత్మీయత ఉండేది. ఇప్పుడు గేట్ దగ్గర కూర్చునే బదులు 'గేట్ సెక్యూరిటీ' ఏర్పాటయ్యింది. మనం మన భద్రతను పెంచుకున్నా, మన బంధాలను తగ్గించుకున్నాం. పిల్లలు కూడా వర్చువల్ గేమ్స్కి అలవాటు పడి నిజమైన స్నేహాలను మరిచిపోతున్నారు. ఒకే అపార్ట్మెంట్లో నివసించే వందమంది పిల్లలు ఆన్లైన్లో "ఫ్రెండ్స్ లిస్ట్"లో ఉన్నా, బయట మైదానంలో మాత్రం ఒక్కరు కనిపించరు. ఈ మార్పు మన సమాజానికి మెల్లిగా హాని చేస్తున్నదని అర్థం చేసుకోవాలి.

సాంకేతికతను నిందించడం కాదు, దానిని సమతుల్యంగా ఉపయోగించడం నేర్చుకోవాలి. మనం రోజుకు గంటసేపు సోషల్ మీడియాలో గడపకుండా, ఆ సమయాన్ని కుటుంబంతో మాట్లాడటానికి, స్నేహితుడిని కలవటానికి లేదా పొరుగువారిని చూసుకోవటానికి వినియోగిస్తే.. మన జీవితాలు కొంచెం వెలుగుతాయి. దయ, వినయం, సంభాషణ ఇవి మానవ సంబంధాల పునాది. మనసుల మధ్య దూరాన్ని తగ్గించాలంటే ఆ పునాదిని మళ్లీ బలపరచాలి.


ప్రగతి అంటే కేవలం ఆర్థిక అభివృద్ధి కాదు. నిజమైన అభివృద్ధి అంటే మానవ సంబంధాల్లో సానుభూతి, పరస్పర గౌరవం, మానవీయత పెరగడం. పట్టణ జీవితం మనకు సౌకర్యాలు ఇచ్చింది కానీ ఆత్మీయతను తీసుకుంది. మనం తిరిగి మనుషులుగా మారాలంటే "సమయం లేదు" అనే కారణాన్ని వదలాలి. ఒక్క చిరునవ్వు, ఒక్క శ్రద్ధ, ఒక్క మాట కూడా ఎవరి జీవితాన్ని మార్చగలదు. ఈరోజు మనం ఒకరినొకరు "గుర్తు చేసుకునే" సమాజాన్ని నిర్మించాలి. అదే పట్టణ జీవనానికి అసలు అర్థం.దయ, వినయం, సంభాషణ ఇవి మానవ సంబంధాల పునాది. మనసుల మధ్య దూరాన్ని తగ్గించాలంటే ఆ పునాదిని మళ్లీ బలపరచాలి.

ప్రగతి అంటే కేవలం ఆర్థిక అభివృద్ధి కాదు. నిజమైన అభివృద్ధి అంటే మానవ సంబంధాల్లో సానుభూతి, పరస్పర గౌరవం, మానవీయత పెరగడం. పట్టణ జీవితం మనకు సౌకర్యాలు ఇచ్చింది కానీ ఆత్మీయతను తీసుకుంది. మనం తిరిగి మనుషులుగా మారాలంటే "సమయం లేదు" అనే కారణాన్ని వదలాలి. ఒక్క చిరునవ్వు, ఒక్క శ్రద్ధ, ఒక్క మాట కూడా ఎవరి జీవితాన్ని మార్చగలదు. ఈరోజు మనం ఒకరినొకరు "గుర్తు చేసుకునే" సమాజాన్ని నిర్మించాలి.

వేద న్యూస్

గురువారం నవంబర్ 13, 2025


# వాహనాల తనిఖీ చేసిన ఎస్సై



**వేద న్యూస్, రుద్రూర్ :**

గత రెండు రోజుల క్రితం ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన బాంబ్ బ్లాస్ట్ కారణంగా రుద్రూర్ – కోటగిరి ప్రధాన రహదారి పై బుధవారం రాత్రి ఎస్సై సాయన్న వాహనాలను ఆపి తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. సేవించి వాహనాలు నడిపితే జరిమానా, జైలు శిక్ష తప్పవని హెచ్చరించారు.

# ఆరుగురు జూదరుల అరెస్ట్



**వేద న్యూస్, ఇల్లందకుంట:**

ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో చిన్నకోమటి పల్లి శివారులో జూదం ఆడుతున్న ఆరుగురిని ఇల్లందకుంట ఎస్ఐ క్రాంతికుమార్ బుధవారం పోలీస్ సిబ్బందితో కలిసి బుధవారం పట్టుకున్నారు. నిందితులపై గేమింగ్ యాక్ట్ కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు వెల్లడించారు. రూ. 18,300 నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ఎవరు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్ఐ క్రాంతి హెచ్చరించారు

# బీసీలను విభజిస్తూ కుట్రలు చేస్తున్న ఆధిపత్య కులాలు..!

**– శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి**



**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**

బీసీలను కులాల వారిగా, ఇంట్లోని అన్న దమ్ములను సైతం వదలకుండా విభజించు-పాలించు అనే పద్ధతిలో అగ్రవర్ణ కులాలు కుట్రలు చేస్తున్నాయని శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి అన్నారు. బుధవారం కాకతీయ యూనివర్సిటీలోని ఎస్డీఎల్సీ ప్రాంగణంలో కాకతీయ యూనివర్సిటీ బీసీ జేఏసీ విద్యార్థి చైర్మన్ ఆరేగంటి నాగరాజు గౌడ్ బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ..రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లు ను ప్రవేశపెట్టి ఆమోదింపజేసిన బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి, 9వ షెడూ ్యల్లో చేర్పించాలనే డిమాండ్ తో నేతృత్వంలో చేపట్టిన బీసీ రిజర్వేషన్ల ధర్మ పోరాట దీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి సిరికొండ మధుసూదనాచారి బీసీ విద్యార్థి జేఏసీ చేపట్టిన ధర్మ పోరాట దీక్షకు పూర్తి సంఘీభావం తెలిపి, దీక్షలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..దేశ స్వాతంత్ర్యం కొరకు పరాయి దేశస్తుడిపై పోరాడిన భారతదేశ ప్రజలు..నేడు వారి హక్కుల కోసం భారతదేశంలోని ఆధిపత్య కులాలపై పోరాటం చేయాల్సిన దుస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను సృష్టించే..బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు లేని కారణంగా అన్ని రంగాల్లో వెనుకబడి పోతున్నారని, సంపదను సృష్టించేది బీసీలైతే..రాజ్యాధికారాన్ని చేబూనిన ఆధిపత్య కులాలు ఆ సంపదను కొల్లగొట్టుతున్నాయన్నారు. బీసీలు ఏకం కాకుండా వారిలోని ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ..రాజకీయ పబ్బం గడుపుకుంటున్న ఆధిపత్య కులాల కుట్రలను బీసీ సమాజం ఎప్పటికప్పుడు ఎండగట్టాలని బిసి జేఏసీ నేతలకు ఆయన సూచించారు. తెలంగాణ తరహాలో ఉవ్వెత్తున లేస్తున్న బీసీ ఉద్యమాన్ని నీరుగార్చేందుకు అగ్రవర్ణాల కులాలు కుట్రలు చేస్తున్నాయని, తస్మాత్ జాగ్రత్త..! బీసీ ఉద్యమ నేతలు గ్రహించి..వారి ఉచ్చులో పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ మున్సిపల్ చైర్మన్ సోద రామకృష్ణ, ఈసీ మెంబర్ , బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ చిర్ర రాజు గౌడ్ , బిసి జేఏసీ వర్కింగ్ చైర్మన్ దొడ్డేపల్లి రఘుపతి , బీసీ జెఎసి వైస్ చైర్మన్ బోనగాని యాదగిరి గౌడ్, దివ్యాంగుల సంఘం అధ్యక్షులు రాములు, అజయ్, రాజశేఖర్, అన్వేష్, రవితేజ, నితిన్, వరుణ్ సాయి, బస్కా నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

**బీసీ ల ధర్మపోరాట దీక్ష కు మెపా మద్దతు**

మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ – రాష్ట్ర కమిటీ కేయూ ఎస్ డి ఎల్ సి ప్రాంగణంలో తలపెట్టిన బీసీల ధర్మ పోరాట దీక్షకు మెప్మా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, మెప్మా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే బీసీ జనాభాలో ముదిరాజుల అత్యధికంగా ఉన్నారని, బీసీ ఉద్యమంలో కూడా ముదిరాజ్ లు ముందు వరుసలోకి రావాలని, ఈ దీక్ష శిబిరాన్ని నిర్వహిస్తున్న ఆరేగంటి నాగరాజ్ గౌడ్ ను అభినందించారు. బీసీ 42 శాతం రిజర్వేషన్ కోసం ఉద్యమానికి సిద్ధమని ప్రభుత్వం బీసీలకు సముచిత స్థానం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమ దీక్షను శాసన మండలి ప్రతిపక్ష నేత: మధు సూదనాచారి విరమించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కేయూ పాలక మండలి సభ్యులు చిర్ర రాజు గౌడ్, ఆరేగంటి నాగరాజు గౌడ్, దాడి మల్లయ్య గౌడ్, మెప్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు పులి రాజేష్ ముదిరాజ్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గోనెల విజేందర్ ముదిరాజ్, డాక్టర్ ఈర్ల రాకేష్ ముదిరాజ్ , నాగరాజు పటేల్,డా.విజయ్ లతోపాటు యూనివర్సిటీ బీసీ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

- సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచన
- అనుమానాస్పద లింకులు, కాల్స్‌పై నమ్మకం పెట్టొద్దని విజ్ఞప్తి
- సైబర్ నేరాల నివారణలో ప్రజల సహకారం కీలకం



**వేద న్యూస్, హైదరాబాద్ :**

తెలంగాణ పోలీసులు ఆన్‌లైన్ మోసాలపై ప్రజలను హెచ్చరించారు. ఇటీవల సైబర్ నేరాలు, ఫిషింగ్ లింకులు, నకిలీ కాల్స్ ద్వారా డబ్బు దోపిడీలు పెరుగుతున్న నేపథ్యంలో సోషల్ మీడియా వేదికలలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. "మంచిగా మాట్లాడుతున్నారనే కారణంతో ఎవరికీ వ్యక్తిగత వివరాలు ఇవ్వకండి, బ్యాంక్ ఖాతా సమాచారం లేదా ఓటీపీ పంచుకోవద్దు" అని పోలీసులు సూచించారు. తెలంగాణ పోలీస్ విభాగం విడుదల చేసిన అవగాహనా పోస్టర్‌లో, సోషల్ మీడియా పరిచయాలతో జాగ్రత్తగా ఉండడం, ఎవరినీ సులభంగా నమ్మకపోవడం, వ్యక్తిగత వివరాలు ఎవరితోనూ పంచు కోకపోవడం వంటి ముఖ్య సూచనలు ఉన్నాయి. "డబ్బు రిఫండ్ లేదా ఆఫర్ పేరుతో కాల్ చేసినా, లింకులు పంపినా వెంటనే నమ్మకండి. ఎప్పుడూ అధికారిక సమాచారాన్ని మాత్రమే ధృవీకరించండి" అని హెచ్చరించారు. సైబర్ నేరాల నుండి రక్షించుకునేందుకు ప్రజలలో అవగాహన అత్యంత అవసరమని అధికారులు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ నేరగాళ్లు కొత్త రకాల మోసాలకు పాల్పడుతున్నందున, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఏదైనా అనుమానం కలిగితే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కి సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు."సైబర్ మోసాలపై అవగాహనే మీ రక్షణ" అనే నినాదంతో తెలంగాణ పోలీస్ విభాగం ఈ ప్రచారాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించింది. సోషల్ మీడియా, బ్యాంకింగ్ సేవలు, ఆన్‌లైన్ లావాదేవీలలో జాగ్రత్తలు పాటిస్తే మాత్రమే మన ఆర్థిక భద్రత సురక్షితంగా ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు.

# అనుమానస్పదంగా కనిపిస్తే సమాచారం ఇవ్వండి

**– ఎస్ఐ నరేష్ రెడ్డి**



**వేద న్యూస్, చొప్పదండి:**

దొంగతనాల నివారణకు పట్టణ, మండల ప్రజలకు పోలీసుల సూచనలు చేస్తూ చుట్టు పక్కల ప్రాంతాల్లో కొత్తగా ఎవరు కనిపించినా, అనుమానాస్పద వ్యక్తులను చూస్తే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు 8712670766 నంబర్ కు సమాచారం అందించాలని ఎస్ నరేష్ రెడ్డి తెలిపారు. ఇంట్లో విలువైన వస్తువులను బహిరంగంగా పెట్టకుండా భద్రంగా ఉంచాలని ఇంటి తాళాలు, కిటికీలు సురక్షితంగా ఉండేలా లాక్ పెట్టుకోవాలని సూచించారు. రాత్రిపూట బయటకి వెళ్లేటప్పుడు ఇంటికి తాళం వేసినపుడు, ఇంటి ప్రక్కన తెలిసిన వారికి చెప్పాలని ఊరెళ్ళేటప్పుడు పోలీసులకు సమాచారం అందిస్తే ఇంటి పెట్రోలింగ్ చేసేటప్పుడు గమనిస్తారని పేర్కొన్నారు. పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు ఇంట్లో ఉంచుకోకుడదు. అవసరమైతే బ్యాంక్ లాకర్‌లో పెట్టుకోవాలని అన్నారు. అన్నీ గ్రామాలలో, పట్టణ ప్రధాన కూడళ్లలో ఆయా ప్రాంతాల ప్రజలు కలిసి కమ్యూనిటీ సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఇం ట్లో నేనుసైతం అంటూ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఈ సూచనలు పా టించడం వల్ల దొంగతనాలను తగ్గించడంలో వ్యక్తిగత భద్రతను పెంచు కోవడంలో సహాయ పడతాయని పోలీసులు తెలిపారు.


# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి



**వేద న్యూస్, చొప్పదండి :**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల, కళాశాల, రుక్మాపూర్ లో బుధవారం "పొగాకు రహిత యువత" ప్రచారంలో భాగంగా ఇంటర్మీడియట్ కేడేట్స్ కు మానసిక వైద్య నిపుణుడు రమణాకర్ పొగాకు, గంజాయి, మాదక ద్రవ్యాలు తీసుకోవడం వలన నరాల బలహీనత, మతిమరుపు, కాన్సర్ వంటి రోగాలు వచ్చి కౌమార దశలోనే జీవితాలు బుగ్గిపాలావుతాయని, పొగాకు ప్రాసెసింగ్ లో అర్సెనిక్, అమ్మోనియా లాంటి హాని కలిగించే వాయువులు వాడతారని, వాటి ద్వారా ఊపిరితిత్తుల వ్యాధులు వస్తాయని అన్నారు. పూర్వ కాలంలో పొగాకులో ఉండే నికోటిన్ అనే మత్తు పదార్థం ద్వారా వ్యాధులు నయం చేసేవారని, రాను రాను పొగాకు సేవించడం అలవాటుగా మారిపోయిందని అన్నారు. యువత పొగాకు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత చదువులు చదువుకొని జీవితాలకు బంగారు బాటలు వేసుకోవాలని, మంచి మార్గంలో నడచి దేశం సేవలో భాగస్వామ్యులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వల్లకట్ల లింగయ్య, కె. శ్రీనివాస్ సీనియర్ వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, కేడేట్స్ పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ కాలనీలో వెలగని వీధిలైట్లు



**వేద న్యూస్, రుద్రూర్ :**

రుద్రూర్ మండల కేంద్రంలోని జెఎన్సీలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలో విద్యుత్ స్తంభాలకు వీధి దీపాలు వెలగడం లేదని, విషపూరితమైన క్రిమి కీటకాలు సంచరిస్తున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. ఒక్కోసారి పగలు కూడా వెలుగుతూనే ఉంటాయని, వీధి దీపాల పట్ల గ్రామపంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# గొర్రెల పెంపకందారులను పరామర్శించిన మాజీ మంత్రి



**వేద న్యూస్, చొప్పదండి :**

మండల పరిధిలోని పెర్కపల్లి గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం వి షాహా రం తిని పదుల సంఖ్యలో గొర్రెలు మరణించగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బాధిత గొర్రెల పెంపకం దారులతో ఫోన్ లో మాట్లాడి పరామర్శించారు. అధైర్య పడద్దని వారిలో మనోధైర్యం నింపి త్వరలోనే గ్రామానికి వచ్చి సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. బుధవారం పెరుకపల్లె గ్రామానికి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వెళ్లి గొర్రెల పెంప కం దారులను పరామర్శించి జరిగిన సంఘటన గురించి తెలుసుకొన్నారు. విషాహారం తిని నేటి వరకు 62 గొర్రెలు మరణించయాని బాధిత గొర్రెల పెంపకం దారులు వాపోయారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి మాకు ఎలాంటి సహాయం అంద లేదని కనీసం అనారోగ్యం పాలైన వాటికి మందులు కూడా ఇస్తలేరని తమ గోడు వెళ్లబోసుకున్నారు. అనంతరం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండల పశు వైద్యాధికారి, పెద్దపల్లి జిల్లా పశు వైద్యాధి కారి తో ఫోన్లో మాట్లాడి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి త్వరగా చర్యలు తీసుకుని నష్ట పరిహారాన్ని అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విషా హారం తిని 62 గొర్రెలు చనిపోతే ప్రభు త్వానికి గాని, ఇక్కడి మంత్రికి గానీ చలనం వస్తలేదని మండిపడ్డారు. బాధితులను అందుకునే కనీస సోయి కూడా వారికి లేదని విమర్శించారు. కనీసం అనారోగ్యం పాలైన వాటికి మందులు ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో పాలకులు, అధికారులు ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి తక్షణమే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి బాధితులకు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బాధితుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ప్రజాక్షేత్రం లో పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కేయూ జూడో జట్టు



**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**

నవంబర్13 నుండి14వరకు భోపాల్ లోని సెజ్ యూనివర్సిటీలో జరిగే జూడో (పురుషుల) పోటిలకు కేయూ జట్టును ఎంపిక చేసినట్టు కేయూ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రెటరీ ఆచార్య వై. వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో విశ్వవిద్యాలయ వ్యాయమ కళాశాల నుండి ఎం.సాయి కిరణ్ నాయక్, హనకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ఎల్. లక్ష్మణ్, ఎం. ధీరజ్, వాగ్దేవి డిగ్రీ కళాశాల నుండి పి.శివాజీ, ఎల్. బి కళాశాల నుండి ఎం. ధర్శిత్ నాయక్, వరంగల్ సి.కే.ఎం కళాశాల నుండి బి.జయదీప్ లు ఉన్నట్లు తెలిపారు. ఈజట్టుకు హనంకొండ వాగ్దేవి డిగ్రీ అండ్ పి.జి కళాశాల వ్యాయామ అధ్యాపకులు పి.కిషన్ కోచ్ అండ్ మేనేజర్ గా వ్యవహరిస్తారని ఆచార్య వై. వెంకయ్య వెల్లడించారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073

# సన్న వడ్లకు రూ.500 బోనస్ వెంటనే చెల్లించాలి

**- బిజెపి నాయకులు కోణం విఠల్**

**వేద న్యూస్, పెద్ద శంకరంపేట :**

మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రం రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ వెంటనే చెల్లించాలని మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విట్టల్ పేర్కొన్నారు . బుధవారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సన్న వడ్లు పండిస్తే 500 రూపాయలు బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు చెల్లించలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం రవి సీజన్లో పండించిన పంటలకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు సన్నబడ్లకు 500 రూపాయల బోనస్ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతు ప్రభుత్వం అంటూ గొప్పలు చెప్పు కుంటున్న కాంగ్రెస్ ప్రభు త్వం రైతులకు చేసింది ఏమీ లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని. తేమశాతం పేరుతో అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు పండించిన పంటను వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ, బీజేవైఎం మండల అధ్యక్షుడు బొగుడాల కృష్ణ, మండల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# చంపుతానని బెదిరించి బంగారు గొలుసు అపహరణ..!



**వేద న్యూస్,వేములవాడ:**

**- కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానానికి దర్శనానికి వచ్చి వెళ్తున్న వారిని బెదిరించి బంగారు గొలుసు కాజేసిన దొంగలు. వివరాల్లోకి వెళితే కామారెడ్డి జిల్లా రామరెడ్డి మండలం అన్నారం గ్రామానికి చెందిన దేవుపల్లి బుధవ్వ మరియు ఆమె భర్త చంద్రయ్య ఈరోజు శ్రీ రాజ రాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చినారు. వారు దర్శనం అనంతరం నాంపల్లి టెంపుల్ వెళ్లడానికి తిప్పాపూర్ నుండి ఆటోలో ఎక్కి నాంపల్లి వైపు వెళుతుండగా, కొద్ది దూరంలో మరొక వ్యక్తి కూడా ఆటో అట్టి ఆటోలో ఎక్కినాడు. వీరు నాంపల్లి కమాన్ వద్ద కొద్ది దూరంలో ఆటోలో నుంచి దిగగా వారితో పాటు వచ్చిన మరొక వ్యక్తి కూడా ఆటో నుంచి దిగాడు. కొద్ది దూరం నడుచుకుంటూవెళ్లిన తర్వాత అట్టి వ్యక్తి వారిని చంపుతాను అని బెదిరించి ఆమె మెడలోని 2.5 తులాల బం గారు పుస్తెలతాడు మరియు 2000 రూపాయలు లాక్కొని పారి పోయినారు. ఇట్టి దరఖాస్తుపై కేసు నమోదు చేయడం జరిగింది. రూరల్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్సై రామ్మోహన్ కేసును దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# సర్వసభ్య సమావేశం

**- రైతు ప్రగతి ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం వారి..**

**వేద న్యూస్, జమ్మికుంట:**

జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో బుధవారం జమ్మికుంట రైతు ప్రగతి ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం రెండో వార్షిక సర్వసభ్య సమావేశం ఆ సంఘ చైర్మన్ సంద మహేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా జీఎన్ఎన్ఎస్ కేవీకే ప్రధాన కార్యదర్శి పరిపాటి విజయ్ గోపాల్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఎఫ్‌పీవోకు ఉన్న అవకాశాల గురించి రైతులందరికీ తెలిపారు. రానున్న రోజుల్లో సభ్యత్వం పొందిన ప్రతి రైతుకు స్మార్ట్ కార్డు ద్వారా ఎఫ్‌పీవో లో ఇన్‌పుట్ అందించాలని, డిజిటల్ మార్కెటింగ్ చేసి లాభాలు పొందాలని, సంస్థ అభివృద్ధిలో సంఘ సభ్యులందరూ భాగస్వాములు కావాలని కోరారు. హుజురాబాద్ వ్యవసాయ సహాయ సంచాలకులు సునీత మాట్లాడుతూ..ఎఫ్‌పీవోలో ప్రస్తుతం ఉన్న ఇన్‌పుట్ బిజినెస్‌తో పాటు ఔట్‌పుట్ బిజినెస్ చేసి లాభాలు పొందాలని, రైతులకు ఎలాంటి సలహాలు, సూచన కావాలన్నా సంప్రదించవచ్చని అన్ని వేళలా అందుబాటులో ఉంటామని చెప్పారు. జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ మాట్లాడుతూ..ఎఫ్‌పీవోకి రబీ సీజన్‌లో ఫర్టిలైజర్ రైతులందరికీ అందేలా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. మహేందర్ మాట్లాడు తూ.. సంఘ సభ్యులు అందరూ కూడా ఇన్‌పుట్ బిజినెస్ మన సంఘంలోనే చేయాలని, తక్కువ ధరలకు ఇన్‌పుట్ అందిస్తామని చెప్పారు. జమ్మికుంట రైతు ప్రగతి సంఘం ముఖ్య కార్యనిర్వహణాధికారి సాగర్ 2024-25 సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికను మహా సభలో సభ్యులందరికీ తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త,హెడ్ డాక్టర్ ఎన్.వెంకటేశ్వర్ రావు, కేవీకే శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధి కారులు, జమ్మికుంట రైతు ప్రగతి చైర్మన్, డైరెక్టర్స్, సీఈవో, అకౌ ంటెంట్, సంఘ సభ్యులు సుమారుగా 280 మంది పాల్గొన్నారు.



# దుల్కర్ 'కాంత'కి అడ్డంకి!




**వేద న్యూస్, డెస్క్:**

**- ప్రముఖ నటుడి మనవడు పిటిషన్**

ప్రముఖ నటుడు దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'కాంత' విడుదలకు ముందే వివాదాల్లో చిక్కుకుంది. నవంబర్ 14న విడుదల కాబోయే ఈ చిత్రాన్ని బ్యాన్ చేయాలని కోరుతూ తమిళ నటుడు ఎం.కే. త్యాగరాజ భాగవతార్ మనవడు ఉపాసన సంజీవ్ చెన్నై కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఉపాసన సంజీవ్ తన పిటిషన్‌లో, 'కాంత' సినిమా మా తాత జీవితాన్ని ఆధారంగా చేసుకుని తెంకెక్కించారు. కానీ కుటుంబ అనుమతి లేకుండా ఆయన బయోపిక్ తీసినందుకు ఇది న్యాయవిరుద్ధం. అంతేకాక, సినిమాలో మా తాతను నెగిటివ్ రోల్‌లో చూపించారు. ఆయన చివరి రోజుల్లో దారిత్ర్యం అనుభవించినట్టుగా చూపించడం పూర్తిగా తప్పు. వాస్తవానికి ఆయన చివరి వరకు సుఖంగా జీవించారు" అని పేర్కొన్నారు.ఈ పిటిషన్‌పై చెన్నై కోర్టు వెంటనే స్పందించింది. దుల్కర్ సల్మాన్‌తో పాటు సినిమా దర్శకుడు సెల్వమణి సెల్వరాజ్ మరియు చిత్ర యూనిట్ సభ్యులకు నోటీసులు జారీ చేసి, నవంబర్ 18లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం సినిమా ఇండస్ట్రీ వెనుక జరిగే సంఘటనలు, దర్శకుడు-హీరో మధ్య నడిచే ఈగో క్లాష్‌లను చూపించబోతుంది. సోషల్ మీడియాలో ఇది ఓ కోలీవుడ్ సూపర్ స్టార్ బయోపిక్ అంటూ ప్రచారం జరుగుతోంది. ఆ సూపర్ స్టార్ మరెవరో కాదు, తమిళ సినీ చరిత్రలో తొలి తరం లెజెండరీ హీరో ఎం.కే. త్యాగరాజ భాగవతార్ అని సమాచారం.1910లో జన్మించిన మాయవరం కృష్ణస్వామి త్యాగరాజ భాగవతార్, తమిళ సినీ పరిశ్రమలో తొలి సూపర్ స్టార్‌గా గుర్తింపు పొందారు. నటుడిగానే కాక, కర్ణాటిక్ సంగీతకారుడిగా కూడా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. 1934లో 'పావలక్కోడి' సినిమాతో సినీ ప్రస్థానం ప్రారంభించి, 14 సినిమాల్లో నటించి, అందులో 10 చిత్రాలు బ్లాక్‌బస్టర్ విజయాలు సాధించారు.1944లో విడుదలైన 'హరిదాస్' సినిమా మద్రాస్ బ్రాడ్‌వే థియేటర్‌లో వరుసగా మూడు కూలిపోయింది.30 నెలల జైలు శిక్ష అనుభవించిన తర్వాత ఆయనకి సినిమా అవకాశాలు లేకపోవడంతో భక్తి మార్గాన్ని ఎంచుకొని, దేవాలయాల్లో సంగీత కచేరీలు చేస్తూ జీవితాన్ని గడిపారు. డయాబెటిస్‌తో బాధపడిన త్యాగరాజ భాగవతార్, చివర్లో ఒక ఆయుర్వేద మందు తీసుకున్న తర్వాత ఆరోగ్యం విషమించి 1959 నవంబర్ 1న మరణించారు.

# 2కే రన్ పోస్టర్ ఆవిష్కరణ

**- రేపు అంబేడ్కర్ చౌరస్తా నుంచి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ వరకు రన్..**

**- ఐఎంఏ హుజూరాబాద్ జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో..**

**వేద న్యూస్, జమ్మికుంట:**




ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ ఎంఏ) హుజూరాబాద్ జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14న(రేపు) వరల్డ్ డ యాబెటిస్ డే సందర్భంగా 2 కే రన్ నిర్వ హించనున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను బుధవారం జమ్మికుంట టౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ రామకృష్ణ గౌడ్, ఎస్ఐ నాగరాజు, ఐఎంఏ హుజూరాబాద్ జమ్మి కుంట శాఖ అధ్యక్షుడు డాక్టర్ తిరుపతి, డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి ఆవిష్కరించారు. 2 కిలోమీటర్ల రన్‌ను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా డాక్టర్ తిరుపతి పిలు పునిచ్చారు. అవగాహన కార్యక్రమాల్లో భాగంగా 2 కే రన్ ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. కార్యక్రమంలో డాక్టర్లు తిరుపతి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 50 ఎకరాలకు పైగా అటవీ భూమి తిరిగి స్వాధీనం




**వేద న్యూస్, నాగర్‌కర్నూల్:**

నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం అండ్ రేంజ్ ముక్కికిగుండం గ్రామ పరిసర ప్రాంతంలో ఫారెస్ట్ భూమిని కొందరు ఆక్రమిస్తుండగా, అటవీ శాఖ సిబ్బంది అడ్డుకోగా వారిపై దాడి జరిగిన సంగతి తెలిసిందే. కాగా, బుధవారం అక్కడికి డీఎఫ్‌వో వెళ్లారు. ఫారెస్ట్ సిబ్బందిపై దాడి చేసి ఆక్రమించిన అటవీ భూములలోకి నాగర్ కర్నూల్ డీఎఫ్ఓ రోహిత్ గోపిడి 100 మంది సిబ్బందితో అక్కడికి చేరుకొని.. 50 ఎకరాలకు పైగా భూమిని స్వాధీనపరచుకున్నారు. ఆ ల్యాం డ్‌లో మొక్కలు నాటి సీ పీటీలు త్రవ్వించారు. గతంలో ఆక్రమణ జరిగిన ఫారెస్ట్ భూమిని కూడా తిరిగి స్వాధీ నపరచుకున్నారు. డీఎఫ్‌వో ఇంకా 300 ఎకరాల అటవీ శాఖ భూమిని రికవరీ చేయుటకు ప్రణాళిక వేసినట్టు తెలుస్తోంది. ఒక వారం పాటు ఇందుకు సంబంధించిన ప్రోగ్రామ్ ఏర్పాటు చేశారని సమాచారం. ఇక ల్యాండ్‌లో మొక్కల కోసం ప్రత్యేకంగా ఒక నీటి ట్యాంకర్ ను ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక సిబ్బందిని రాత్రి, పగలు ఉండేలా ఏర్పాటు చేశారు.

# అటవీ శాఖ సిబ్బందిపై దాడిని ఖండిస్తున్నాం

**- ఎన్విరాన్‌మెంటల్ అండ్ వైల్డ్ లైఫ్ కన్సర్వేషన్ సొసైటీ సభ్యులు**

**వేద న్యూస్, నాగర్‌కర్నూల్:**

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం అండ్ రేంజ్ ముక్కికిగుండం గ్రామ పరిసర ప్రాంతంలో ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారిపై దాడిని ఖండిస్తున్నట్టు ఎన్విరాన్‌మెంటల్ అండ్ వైల్డ్ లైఫ్ కన్సర్వేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ఎస్.సునీత, సభ్యులు పేర్కొన్నారు. తమ విధి నిర్వహణలో భాగంగా డ్యూటీ చేస్తున్న అటవీ శాఖ వారిపై దాడి సరికాదన్నారు. దాడి విషయమై సమీప కొల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫారెస్ట్ శాఖ వారు ఫిర్యాదు చేయగా, తూతూమంత్రంగా కేసు నమోదు చేస్తామని చెప్పి.. రాజకీయ ఒత్తిళ్లకు పోలీస్ వారు తలొగ్గారని ఆరోపించారు. ఈ విషయమై పిసిసిఎఫ్ ఏలుసింగ్ మేరు స్పందించాలని, వారిపై తగు చర్యలు తీసుకునేలా చూడాలని డిమాండ్ చేశారు.

# తాళం వేసిన ఇంట్లో చోరి..!



**వేద న్యూస్, హనుమకొండ :**

హనుమకొండ రాంనగర్ ప్రాంతంలో దొంగల ముఠా బీభత్సం సృష్టించింది. తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసుకొని దొంగతనాలకు యత్నించిన ఘటన హనుమకొండ రాంనగర్ లో బుధవారం చోటుచేసుకుంది. రాంనగర్ నివాసి అయిన మూడు ఎడ్ల కుమార్ స్వామి రైల్వే ఉద్యోగి కాగా, ఆయన భార్య రజిత అంగన్‌వాడీ టీచర్. ఎప్పటిలాగే ఉదయం 9 గంటలకు ఇద్దరూ డ్యూటీకి వెళ్లగా, సాయంత్రం 6 గంటలకు ఇంటికి చేరుకున్న రజిత తాళం పగలగొట్టబడినట్లు గమనించి వెంటనే సుబేదారి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే సుబేదారి ఇన్స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్ క్లూస్ టీం తో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

వేద న్యూస్
గురువారం నవంబర్ 13, 2025

# అడవి నిశ్శబ్ద రోదన!



- అటవీ సం'రక్షణ' అందరి బాధ్యత
- హరిత పర్యావరణ మద్దతు కోసం ఒక విజ్ఞప్తి
- నేచురల్ ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ప్రతి పౌరుడి విధి




అటవీ శాఖ సిబ్బందిపై ఇటీవల జరిగిన భయంకరమైన దాడి కేవలం అంకితభావంతో పనిచేసే ప్రజా సేవకులపై జరిగిన దాడి మాత్రమే కాదు.. ఇది మన జాతీయ ఆస్తులైన మన అడవులపై జరిగిన హింసాత్మక దాడి. తెలంగాణలో జరిగిన ఈ దురదృష్టకర ఘటన. అది హైలైట్ చేసే అక్రమ అటవీ ఆక్రమణ విస్తృత ధోరణిని సాధ్యమైనంత బలమైన పదాలతో ఖండించాలి, తక్షణ, నిర్ణయాత్మక చర్య తీసుకోవాలి.

**అడవుల ఆక్రమణ క్షమించరాని క్రూరత్వం**

అడవులు మన భూమికి ఊపిరితిత్తులు, మనకు తెలిసినట్లుగా పర్యావరణ సమతుల్యతకు, జీవిత మనుగడకు కీలకమైనవి. అయినప్పటికీ, రోజురోజుకూ, ఈ అమూల్యమైన వనరులు చట్టవిరుద్ధంగా స్వాధీనం చేసుకుంటున్నారు, తరచుగా స్థానిక సమాజాల హక్కులను కాపాడటానికి ఉద్దేశించిన చట్టాలతో సహా స్థాపించబడిన చట్టాలను నిర్లక్ష్యం చేస్తున్నారు.

రాజకీయ ప్రయోజనాలు ఈ జాతీయ సంపదలను రక్షించాల్సిన బాధ్యతను అధిగమిస్తున్నట్లు కనిపించినప్పుడు సమస్య మరింత జటిలమవుతుంది. గ్రహించిన నిష్క్రియాత్మకత లేదా, అధ్వానంగా, ఎన్నికల ఉద్దేశ్యాలతో నడిచే కొన్ని అంశాల సహకారం, ప్రజల విశ్వాసం, పర్యావరణ బాధ్యతకు క్రూరమైన, క్షమించరాని ద్రోహం. అదుపు చేయకపోతే, ఈ "కుల-అజ్ఞేయవాది" అందరికీ స్వేచ్ఛా ఆక్రమణ భారతదేశ అటవీ విస్తీర్ణాన్ని నాశనం చేస్తుంది, ఇది మన వాతావరణం, నీటి భద్రత, జీవవైవిధ్యానికి విపత్కర పరిణామాలకు దారితీస్తుంది. ఒక సాధారణ ఆస్తి, ఒక భాగస్వామ్య విధి. అడవి ఒక సాధారణ ఆస్తి. దాని పరిరక్షణ అనేది అటవీ శాఖ ఏకైక భారం కాదు. ఇది మన ప్రజాస్వామ్యం పునాదిలో పొందుపరచబడిన ప్రాథమిక విధి.

**రాజ్యాంగ ఆదేశం..ఆర్టికల్ 51 ఏ(జీ)**

"అడవులు, సరస్సులు, నదులు, వన్యప్రాణులతో సహా సహజ పర్యావరణాన్ని రక్షించడం, మెరుగుపరచడం, జీవుల పట్ల కరుణ కలిగి ఉండటం" భారతదేశంలోని ప్రతి పౌరుడి ప్రాథమిక విధి. సహజవనరుల సంరక్షణ అనేది కేవలం ఒక అటవీశాఖ కు మాత్రమే సంబంధించింది కాదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 ఏ(జీ) ప్రకారం ప్రతి పౌరుని ప్రాథమిక కర్తవ్యాన్ని సూచిస్తుంది. ఈ రాజ్యాంగ ఆదేశం స్పష్టం చేస్తుంది. మన సహజ వనరులను రక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత. "అన్ని విభాగాలు ఒక వైపు., అటవీ శాఖ మరొక వైపు మారిన" ప్రస్తుత దృశ్యం చాలా ఆందోళనకరమైనది మరియు పరిరక్షణకు అవసరమైన ఏకీకృత ప్రయత్నం ప్రమాదకరమైన విచ్ఛిన్నతను సూచిస్తుంది.

**మద్దతు లేని వ్యవస్థ.. సంఘీభావానికి పిలుపు**

ఇతర రంగాలలోని ఉద్యోగులు అన్యాయాన్ని ఎదుర్కొన్నప్పుడు, వారి సంబంధిత సంఘాలు మద్దతుగా ర్యాలీ చేయడం విషాదం, అయితే మారుమూల, ప్రతికూల పరిస్థితులలో తరచుగా తమ ప్రాణాలను పణంగా పెట్టే అటవీ శాఖ సిబ్బందిపై దాడి జరిగినప్పుడు, వారికి తరచుగా మద్దతు లభించదు. అటవీ అధికారులు మన పర్యావరణానికి ముందు వరుస సంరక్షకులు. వారు తమ విధిని నిర్వర్తించడానికి తమ శ్రేయస్సును పణంగా పెడతారు. చట్టాన్ని సమర్థించినందుకు వారిపై శారీరకంగా దాడి జరిగినప్పుడు, మొత్తం వ్యవస్థ వారి వెనుక నిలబడాలి.

**మద్దతుగా నిలబడవలసిన సమయం**

పర్యావరణవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, సంబంధిత పౌరులు, మనస్సాక్షి గల రాజకీయ నాయకులు కలిసి రావాల్సిన కీలకమైన క్షణం ఇది. విధి నిర్వహణలో గాయపడిన అధికారికి మనమందరం అండగా నిలబడాలి. యూనిఫాంలో ఉన్న అధికారిపై జరిగిన దాడిని మనం తీవ్రంగా ఖండించకపోతే, ఒక్క అటవీ భూమి కూడా మిగలదు. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఈ ఆక్రమణ జరుగుతోంది. సరిహద్దులు మరియు పరిరక్షణ విధానాలను గుర్తించడంలో అటవీ శాఖను బలోపేతం చేయాలి. ఆక్రమణదారులు, దాడి చేసేవారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అభ్యర్థిస్తున్నాను. అటవీ శాఖ ఉద్యోగులు, ప్రకృతి ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థలు, వన్యప్రాణులు, పర్యావరణం అందరూ భాగస్వాములు ..సహకారం మరియు నిగ్రహంతో అడవులను మనం రక్షించాలి. ఈ సంఘటన బాధితుడు త్వరగా కోలుకోవాలని, న్యాయమైన పరిష్కారం కావాలని కోరుకుంటున్నాను.




అటవీ శాఖ అధికారిపై దాడి!

వేద న్యూస్, నాగర్ కర్నూల్:

ఫారెస్ట్ భూమి ఆక్రమణకు యత్నిస్తున్న వారిని అడ్డుకునే క్రమంలో అటవీశాఖ అధికారిపై దాడి చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం అండ్ రేంజ్ ముక్కిడిగుండం గ్రామ పరిసర ప్రాంతంలో ఫారెస్ట్ భూమిని ఆక్రమిస్తుండగా, అక్కడ ఎఫ్ఎస్ వో జయరాజు విధినిర్వాహణలో భాగంగా అడ్డుకోగా, కొందరు వారిపై దాడి చేసి గాయపరిచారు. దీంతో అక్కడికి ఎఫ్డిఓ చంద్రశేఖర్ అధికారులు రోహిత్ గోపిడి తదితర సిబ్బంది వెళ్లి ఆయన్ను పరామర్శించారు. సమీప కొల్లాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ వారిపై దాడి క్షమించారానిదని, అధికారులు ఈ విషయం పై వెంటనే స్పందించి దాడిచేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ కోరింది. నిందితుల దాడిని ఖండిస్తున్నామని, ఫారెస్ట్ డిపార్ట్మెంటుకు అండగా ఉంటామని ఓ ప్రకటనలో వెల్లడించింది.

**హింసను ఖండించాలి**

అటవీ శాఖ సిబ్బందిపై దాడులను బహిరంగంగా, నిస్సందేహంగా దురదృష్టకరమైన ఈ ఘటనను ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉన్నది. అన్ని శాఖలు ఒకవైపు అటవీశాఖ ఒక వైపు అయింది. అడవులు ఉమ్మడి ఆస్తి. దీని పరిరక్షణ అనేది ప్రతి పౌరుని బాధ్యత! .

**కఠినమైన చట్టపరమైన చర్యలు డిమాండ్**


వివిధ రంగాల్లో ఉన్న ఉద్యోగులకు అన్యాయం జరిగితే ఆయా సంఘాలు, కమిటీలు రోడ్లెక్కి ధర్నా చేస్తాయి. కానీ అటవీ శాఖ సిబ్బందికి గాని అధికారులకు కానీ ఇలాంటి దురదృష్టకరమైన ఘటన ఎదురైనప్పుడు వారికి మద్దతుగా ఎవరూ లేకపోవడం అత్యంత బాధాకరం దురదృష్టకరం! ప్రాణాలకు తెగించి డ్యూటీ చేసిన మద్దతులేని వ్యవస్థ అయింది.

**సంఘీభావం తెలియజేయండి:**

సంఘాలు, పౌర సమాజ సంఘాలు అటవీ శాఖ చుట్టూ చేరి, వారికి అర్థమైన నైతిక మరియు రవాణా మద్దతును అందించాలి. పర్యావరణ ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థలు అటవీ శాఖకు సపోర్టుగా నిలబడి ఈ దుర్మార్గాన్ని , దురాక్రమణలను ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. హింసకు పాల్పడేవారు మరియు అక్రమ ఆక్రమణకు పాల్పడే వారిపై తక్షణ, కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి అటవీ అధికారులకు అధికారం మద్దతు ఇవ్వాలి.


**అవగాహన పెంచండి**

అడవులను రక్షించడానికి పర్యావరణ, చట్టపరమైన ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించండి. అడవులు పిలుపునిస్తున్నాయి. వాటి సంరక్షకులు దాడికి గురవుతున్నారు. మనం ఇప్పుడు అటవీ శాఖకు మద్దతుగా నిలబడకపోతే, మన గ్రహాన్ని రక్షించడం మరియు భవిష్యత్ తరాల మనుగడను నిర్ధారించడం అనే మన ప్రాథమిక విధిలో విఫలమవుతాము. ఈ దుష్టత్వం, దురాక్రమణకు వ్యతిరేకంగా పోరాడవలసిన సమయం ఇప్పుడు.



- రవిబాబు పిట్టల, పర్యావరణవేత్త, జాయింట్ సెక్రటరీ, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ, ఎన్జిఓ.

# 'పెద్ది'లో శోభన?




**వేద న్యూస్, డెస్క్:**

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం తన కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన చిత్రం 'పెద్ది' తో బిజీగా ఉన్నాడు. 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం టాలీవుడ్‌లోనే కాదు, పాన్ ఇండియా స్థాయిలో కూడా భారీ అంచనాలను రేపుతోంది. 'మగధీర', 'రంగస్థలం', 'ఆర్ఆర్ఆర్' వంటి విభిన్న కాన్సెప్ట్‌లతో ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేసిన రామ్ చరణ్, ఇప్పుడు 'పెద్ది'తో మరోసారి తన నటనలో కొత్త ఎత్తులను చేరబోతున్నాడు. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. 'దేవర'తో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న జాన్వీకి ఇది రెండో తెలుగు సినిమా కాగా, ఆమె పాత్ర ఈ కథలో కీలకంగా నిలవనుంది.భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్‌కు కీలక ఫైనాన్షియర్ సతీష్ కిలారు తన తొలి ప్రొడక్షన్‌గా తెరకెక్కిస్తున్నారు. గ్రామీణ నేపథ్యం, భావోద్వేగాలు, క్రీడల మేళవింపుతో ఈ సినిమా టాలీవుడ్‌లో అత్యంత ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌గా నిలుస్తోంది.ఇటీవల విడుదలైన "చికిరి చికిరి" పాటతో సినిమా హైప్ మరింత పెరిగింది. ఏఆర్ రెహమాన్ స్వరపరిచిన ఈ పాటలో రామ్ చరణ్ స్టైలిష్ లుక్‌తో పాటు మాస్ డ్యాన్స్ స్టెప్స్‌తో అభిమానులను విపరీతంగా ఆకట్టుకున్నాడు. యూట్యూబ్‌లో గంటల్లోనే మిలియన్ల వ్యూస్‌ను సాధించి మ్యూజికల్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.తాజా సమాచారం ప్రకారం, సీనియర్ నటి శోభన కూడా ఈ సినిమాలో ఓ ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. గతేడాది 'కల్కి 2898 ఏడీ'తో రీ-ఎంట్రీ ఇచ్చిన శోభన, ఈ సినిమాలో భావోద్వేగభరితమైన కీలక పాత్రలో మెప్పించబోతున్నారు. ఆమె పాత్ర కథలో ప్రధాన మలుపు తీసుకువస్తుందని, సినిమా ఎమోషనల్ డెప్త్‌ను పెంచుతుందని సమాచారం. 'పెద్ది' కథ ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగుతుందని, రామ్ చరణ్ ఇందులో ఒక క్రీడాకారుడి పాత్రలో కనిపించనున్నాడు. బుచ్చిబాబు ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఈ పాత్ర చరణ్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని అభిమానులు భావిస్తున్నారు. కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా 2026 మార్చి 27న గ్రాండ్ రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# ఏఐ రీసెర్చర్.. 'శివ' చైల్డ్ ఆర్టిస్ట్

- 'ఆర్టిస్ట్ సుష్మను గుర్తుచేసుకున్న ఆర్జీవీ



**వేద న్యూస్, డెస్క్:**

నాగార్జున - రామ్ గోపాల్ వర్మ కాంబినేషన్‌లో వచ్చిన కల్ట్ క్లాసిక్ సినిమా 'శివ' అప్పట్లో ఇండియన్ సినిమాకే కొత్త దిశా నిర్దేశం చేసింది. 35 ఏళ్ల తర్వాత ఈ చిత్రం మళ్లీ రీ-రిలీజ్‌కు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో నాగార్జున, ఆర్జీవీ కలిసి సినిమా ప్రమోషన్లు జోరుగా చేస్తున్నారు. తాజాగా ఆర్జీవీ, సినిమాలో నటించిన ఓ చైల్డ్ ఆర్టిస్ట్ గురించి చేసిన పోస్ట్ నెట్‌లో వైరల్ అవుతోంది. 'శివ' సినిమాలో నాగార్జున అన్నయ్య పాత్రలో నటించిన మురళీ మోహన్ కూతురుగా సుష్మ అనే చిన్నారి నటించింది. సినిమాలో ఆమె "బాబాయ్" అంటూ నాగార్జున వెనక తిరుగుతూ కనిపించింది. ముఖ్యంగా నాగార్జున, సుష్మపై తెరకెక్కిన సైకిల్ ఛేజింగ్ సీన్ ప్రేక్షకుల మదిలో ఇప్పటికీ నిలిచిపోయింది.విలన్స్ వెంటపడే సన్నివేశంలో నాగార్జున, చిన్నారిని సైకిల్‌పై కూర్చోబెట్టి తప్పించుకునే సీన్ అద్భుతంగా తెరకెక్కించారు. అయితే ఇప్పుడు 35 ఏళ్ల తర్వాత ఆ సీన్‌లో కనిపించిన ఆ చిన్నారి సుష్మ ఎలా ఉందో ఆర్జీవీ స్వయంగా రివీల్ చేశాడు. తన 'ఎక్స్' (ట్విట్టర్) అకౌంట్‌లో సుష్మ ప్రస్తుత ఫోటోను షేర్ చేస్తూ.. శివలోని ఐకానిక్ సైకిల్ ఛేజింగ్ సీన్‌లో భయంతో కనిపించిన ఆ చిన్నారి సుష్మ ఇప్పుడు అమెరికాలో ఏఐపై రీసెర్చ్ చేస్తోంది," అని పేర్కొంటూ ఆమె ట్విట్టర్ హ్యాండిల్‌ను ట్యాగ్ చేశాడు. దానికి స్పందించిన సుష్మ.."థ్యాంక్యూ సర్! శివ లెగసీలో నన్ను గుర్తుంచుకున్నందుకు చాలా ఆనందంగా ఉంది. చిన్నప్పుడు ఆ అనుభవం మర్చిపోలేనిది. అలాంటి గొప్ప సినిమాలో భాగం కావడం గౌరవంగా భావిస్తున్నాను. నాగార్జున గారు, మీరు రీ రిలీజ్‌తో మరోసారి విజయం సాధించాలని కోరుకుంటున్నాను,అని రీట్వీట్ చేసింది.సుష్మ పూర్తి పేరు సుష్మ ఆనంద్ అకోజు. తెలుగు అమ్మాయి అయినా ప్రస్తుతం అమెరికాలో స్థిరపడింది. ఆమె ట్విట్టర్‌లో ఎక్కువగా తన రీసెర్చ్ పనులకు సంబంధించిన పోస్టులు చేస్తుంది. ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ ప్రైవేట్‌లో ఉండడంతో, నెటిజన్లు ఇప్పుడు ఆమె గురించి మరింత తెలుసుకోవాలని ఆసక్తి చూపిస్తున్నారు. కాగా, 'శివ' రీ రిలీజ్ నవంబర్ 14న ప్రేక్షకులను మరోసారి థియేటర్లకు తీసుకురానుంది

# తరణికి ఫ్రాన్స్ అత్యున్నత గౌరవం

**వేద న్యూస్, డెస్క్:**

ప్రముఖ భారతీయ కళా దర్శకుడు (ఆర్ట్ డైరెక్టర్) తోట తరణికి ఫ్రాన్స్ ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన 'చెవాలియర్' గౌరవాన్ని ప్రకటించింది. భారతీయ కళారంగంలో, సినీ నిర్మాణ రూపకల్పనలో ఆయన చేసిన అద్భుతమైన కృషికి గాను ఫ్రాన్స్ ప్రభుత్వం ఆయనకు 'చెవాలియర్ డె లా లీజియన్ డి హానర్' పురస్కారాన్ని అందించనుంది. ఈ ప్రతిష్టాత్మక గౌరవాన్ని చెన్నైలోని ఫ్రెంచ్ కాన్సులేట్‌లో నవంబర్ 13న ఫ్రెంచ్ రాయబారి ఆయనకు స్వయంగా అలాగే తమిళంలో 'నాయకన్', 'ఇండియన్', 'దశావతారం', 'పొన్నియిన్ సెల్వన్' వంటి గొప్ప చిత్రాలకు కళా దర్శకత్వం వహించి రెండుసార్లు జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. భారత ప్రభుత్వం కూడా 2001లోనే ఆయన సేవలకు గాను పద్మశ్రీ పురస్కారంతో గౌరవించింది. ఈ అరుదైన అంతర్జాతీయ గౌరవం దక్కడంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ సహా పలువురు సినీ ప్రముఖులు షారుక్ ఖాన్ జాబితాలో తోట తరణి కూడా చేరడం భారతీయ కళాకారులకు ఎంతో గర్వకారణమని స్టాలిన్ పేర్కొన్నారు.

